పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


ముషీరాబాద్ వాలీబాల్ గ్రౌండ్‌లో మొక్కను నాటిన బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ గంగాధర్ తదితరులు


బాగ్‌లింగంపల్లిలో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ కె.రవిచారి, తదితరులు


చెత్తాచెదారం తొలగింపును పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్


కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

అంబర్‌పేట/కవాడిగూడ/ముషీరాబాద్/బర్కత్‌పుర/నల్లకుంట/చిక్కడపల్లి/రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇందిరాపార్కులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, సర్కిల్-15 డీఎంసీ ఖాదర్ మొయినుద్దీన్, ఇందిరాపార్కు డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ యాదవ్, టీపీసీసీ ప్రధానకార్యదర్శి సుధాకర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర నాయకుడు వెంకటేష్ పాల్గొన్నారు.

● ముషీరాబాద్‌లోని వాలీబాల్ గ్రౌండ్‌లో బీజేపీ నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏ గంగాధర్, నాగేష్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. విద్యార్థులు మానవహారం నిర్వహించారు. కార్పొరేటర్ కన్నె ఉమాదేవి, డీఎంసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్‌వో హేమలత, వివిధ శాఖల అధికారులు, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, నాయకులు కృష్ణకుమార్, అరవింద్, క్షీరసాగర్, బల్వీర్, మల్లికార్జున్, దిలీప్, వాసు, పంకజ్, లావణ్య, తార పాల్గొన్నారు.


హిమాయత్‌నగర్‌లో మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్లు అమృత, ఉమాదేవి తదితరులు


ఇందిరాపార్కులో మొక్కను నాటిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ, డీఎంసీ ఖాదర్ మొయినుద్దీన్ తదితరులు

● బాగ్‌లింగంపల్లిలోని హిమాయత్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నల్లకుంట కార్పొరేటర్ యాకర అమృత, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమాదేవి మొక్కలు నాటారు. కార్యక్రమంలో హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, జీహెచ్ఎంసీ డీఎంసీ మారుతీదివాకర్, ఏఎంఓహెచ్ హేమలత, హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● అశోక్‌నగర్ వీధినంబర్.2, 3లో నిర్వహించిన కార్యక్రమానికి గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త తొలగించే వాహనాల ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రవీణ్‌చంద్ర, ఎంటమాలజీ సూపర్‌వైజర్ రమేష్, ఇంజనీరింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ మహేష్, జవాన్లు విజయ్, నర్సింగ్‌రావు, ఎస్ఎఫ్ఏ సోమేష్, రాజ్‌కుమార్, ఆనంద్, గోపాలకృష్ణ, బీజేపీ నేతలు వినయ్‌కుమార్, రత్న సాయిచంద్, శ్రీకాంత్, ప్రకాష్‌యాదవ్, సురేష్, ఆనంద్‌రావు, నీరజ్ తదితరులు పాల్గొన్నారు. అంబర్‌పేట డివిజన్‌లోని ఎంసీహెచ్‌కాలనీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బాగ్‌లింగంపల్లిలో కార్పొరేటర్ కె.రవిచారి, బాగ్‌అంబర్‌పేట డివిజన్ రామకృష్ణనగర్‌లోని పార్కులో కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి మొక్కలు నాటారు.

● నామినేటెడ్ పదవులకు హామీ


మాజీ మంత్రి దానం నాగేందర్‌ను ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్ నేతృత్వంలో అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గ నేతలు శుక్రవారం కలిశారు. నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం కల్పించాలని దానంను కోరారు. స్పందించిన దానం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగభూషణం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి యాదగిరిగౌడ్, నాయకులు శ్రీమంత్‌గిరి, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు

- నల్లకుంట, ఆంధ్రజ్యోతి

ముషీరాబాద్ సమగ్రాభివృద్ధికి కృషి

రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి ఆరోరా కాలేజీ వీధిలో కచ్చామోరీ పైప్‌లైన్ల పనులను కార్పొరేటర్ కె.రవిచారితో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, దామోదర్‌రెడ్డి, శంకర్ ముదిరాజ్, కోటేశ్వరరావు, ముచ్చకుర్తి ప్రభాకర్, జనార్దన్, మధు, కూరగాయల శ్రీను, జీహెచ్ఎంసీ డీఈసీ గీత, ఏఈ మురళీ, సూపర్‌వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

13న మాదిగ అమరవీరులకు నివాళి సభ

● టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13వ తేదీన మాదిగ అమరవీరుల నివాళి సభ నిర్వహిస్తున్నట్లు టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఇన్‌చార్జీల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బంగారు శ్రీనివాస్, కృష్ణ, వేణు, యాకన్న, రాజేష్, ఖన్నా, మధు, శివరాజ్, కొల్లూరు వెంకటేష్, రాజేందర్, ఎల్లేష్, శ్రీనివాస్, శాంతి కిరణ్, లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు దళితక్రైస్తవుల బహిరంగసభ

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ సాధన కోసం దళిత క్రైస్తవుల బహిరంగసభను నేడు ఇందిరాపార్కు వద్ద ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఏఐసీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎ.కె.గిడియోన్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన చిక్కడపల్లిలో విలేకరులతో మాట్లాడారు. దళితక్రైస్తవులు సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

అలరించిన శ్రీనివాస కల్యాణం హరికథా గానం

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తెలుగు జానపదం శాస్త్రీయ కళల వేదిక నిత్య వేడుక శీర్షికన త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కళాప్రక్రియల ఉచిత ప్రదర్శనల పరంపరలో భాగంగా శుక్రవారం రాత్రి గద్వాల్ కాశీ విశ్వనాథ్ భాగవతార్ శ్రీనివాస కల్యాణం హరికథా గానం చేశారు. విష్ణువు భూమిపై వేంకటేశ్వరుడిగా అవతరించి పర్వతరాజు కుమార్తె పద్మావతిని వివాహం చేసుకున్న ఘట్టాలను ఆసక్తికరంగా భాగవతార్ గానం చేశారు. తబలాపై లక్ష్మీప్రసాద్, కీ బోర్డుపై శేషరాజు సహకరించారు. ఈ సందర్భంగా గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి భాగవతార్‌ను, వాయిద్య కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.


నారాయణగూడ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నేతలు

కేంద్రంపై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదాం

● ప్రజా సంఘాల నేతల పిలుపు

రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదామని కార్పొరేట్ లూటర్స్ క్విట్ ఇండియా కార్యక్రమంలో రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణగూడ చౌరస్తాలో సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల జాతీయ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్‌మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పశ్య పద్మ, బి.రాము, మండల వెంకన్న, జక్కుల వెంకటయ్య, ఆర్. వెంకట్రాములు, ప్రసాదన్న, శంకర్, ప్రజా సంఘాల నాయకులు బాల్‌రాజ్, వెంకటేష్, బోస్, శివబాబు, యూసుఫ్, చంద్రశేఖర్, అంజద్‌ఖాన్, వెంకట్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, ఎరువుల సబ్సిడీకి కోతలు నివారించి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలకు నిర్ణయించాలని, కార్పొరేట్ విత్తన కంపెనీలకు ప్రభుత్వం నిధులు కేటాయించవద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షురాలు బొప్పని పద్మ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, నాయకులు కుమార్, రాంచందర్, ప్రదీప్, రామకృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

11 నుంచి స్వాతంత్ర్య వేడుకలు : బీజేపీ



కాచిగూడలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఈ నెల 11 నుంచి 15 వరకు వైభవంగా జరుపుకోవాలని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. ప్రతీ ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరయోధులను స్మరించుకోవాలని ఆయన కోరారు. బర్కత్‌పురలోని నగర కార్యాలయంలో గురువారం రాత్రి హర్ ఘర్ తిరంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ ఈనెల 11 నుంచి 14 వరకు నియోజకవర్గాల వారీగా బైక్ ర్యాలీలు, 12 నుంచి 14 వరకు మహనీయుల విగ్రహాలను శుభ్రం చేయడం, 13న ప్రతీ ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేయడం, 15న ప్రతీ బూత్‌లో జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సి. కృష్ణాగౌడ్, సందీప్‌సాయి, కార్పొరేటర్లు కన్నె ఉమాదేవి, వై.అమృత, ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి దేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమం ప్రధాన భూమిక

స్వాతంత్ర్య సాధనలో క్విట్ ఇండియా ఉద్యమం ప్రధాన భూమిక పోషిక పోషించిందని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ జీఈటీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సర్దార్ హర్‌బిందర్‌సింగ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో క్విట్ ఇండియా డేను పురస్కరించుకొని కాచిగూడ నుంచి వైఎంసీఏ, మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. నవ్య కళానికేతన్ ప్రధాన కార్యదర్శి గోపిశెట్టి ప్రమోద్ మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజితారెడ్డి, తెలంగాణ భారత స్కౌట్ అండ్ గైడ్స్ కార్యదర్శి సీజే అరుణ్‌కుమార్, దుర్గామాత, విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక, సాహిత్య పోటీలు-2024

నల్లకుంట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సర్వేజనా: సుఖినోభవంతు సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 11న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాంస్కృతిక, సాహిత్య పోటీలు -2024 నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఎస్.ఎస్.నారాయణ మాస్టారు వెల్లడించారు. వివరాలకు 9652347207లో సంప్రదించాలని ఆయన సూచించారు.

వ్యాసరచన, పాటల పోటీలు

చిక్కడపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం, 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షురాలు డా. హిప్నో పద్మాకమలాకర్ తెలిపారు. అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీకేర్ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో నవభారత్ లయన్స్‌క్లబ్ ప్రతినిధి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న సూపర్‌స్టార్ కృష్ణ మహేష్‌సేన అభిమానులు

మురారి రీరిలీజ్ సంబరాలు

చిక్కడపల్లి/రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రముఖనటుడు మహేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా ఆయన నటించిన మురారి సినిమా 21 సంవత్సరాల తర్వాత ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని సుదర్శన్ 35ఎంఎం థియేటర్‌లో శుక్రవారం రీరిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా సూపర్‌స్టార్ కృష్ణ మహేష్‌సేన ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, రాజశేఖర్ కేక్ కట్ చేశారు. దాదాపు 300 మందికి అన్నదానం చేశారు. థియేటర్ నిర్వాహకులు, ప్రజాసేన జాతీయ అధ్యక్షుడు ఖాదర్‌గోరి ఆధ్వర్యంలో మల్లేశ్, రాజిరెడ్డి, వెంకటేశ్‌యాదవ్, మౌజర్, కేక్ కట్ చేశారు.

ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు మృతి

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఒకరు అనారోగ్యంతోనూ, మరొకరు రైలు నుంచి జారి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ, ఇంకొకరు పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తులు మృతిచెందారు. సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని మహిళ(35) ఈనెల 3వ తేదీన కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైలు నుంచి జారి కిందపడింది. ఈ ప్రమాదంలో మహిళ తలకు తీవ్ర గాయాలు కావడంతో 108 సిబ్బంది ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందింది. మహిళ ఆచూకీ తెలిసిన వారు 8712658584కు సమాచారం ఇవ్వాలని సీఐ విజ్ఞప్తి చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఫిట్స్‌తో..

కాచిగూడ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం.1లో గుర్తు తెలియని వ్యక్తి(38) శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటకు ఫిట్స్‌తో మృతిచెందినట్లు సీఐ ఎల్లప్ప తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

పట్టాలు దాటుతుండగా..

మలక్‌పేట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి(35) శుక్రవారం రాత్రి పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

జారిపడిన వాచ్‌మన్ మృతి

బర్కత్‌పుర ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ జారిపడి గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతిచెందాడు ఈ సంఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. బర్కత్‌పుర ఆర్టీసీ డిపో లేన్‌లోని అపార్ట్‌మెంట్‌లో యాకయ్య(50) వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 4వ తేదీన గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి బయటకు వెళ్తుండగా జారి పడ్డాడు. తలకు బయటకు కనిపించని గాయాలైనా ఆస్పత్రికి వెళ్లలేదు. ఈనెల 5న తీవ్ర అనారోగ్యంతో కోమాలోకి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు. ఈనెల 6న డాక్టర్లు యాకయ్య తలకు సర్జరీ చేశారు. అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడలేదు. శుక్రవారం రాత్రి మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఇద్దరు యువకుల దాడి

● కేసు నమోదు చేసిన దోమలగూడ పోలీసులు

కవాడిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వెనక నుంచి బస్సును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారులు సడన్‌గా బ్రేక్ ఎందుకు వేశావంటూ బస్సు డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో డ్రైవర్‌పై వారు దాడి చేయగా అతడి తలకు గాయాలయ్యాయి. ఘటనలో యువకులపై దోమలగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. శుక్రవారం మధ్యాహ్నం సికింద్రాబాద్-చాంద్రాయణగుట్ట రూట్ బస్సు(8సీ) టీఎస్ 25 జడ్ 0020 వెళ్తుండగా.. ట్యాంక్‌బండ్ చిల్డ్రన్ పార్కు వద్ద ముందు వెళ్తోన్న కారు ఆగడంతో బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. వెనకాల సుఫిన్‌ఖాన్(23), మహ్మద్ ఇస్హాక్(20) వెళ్తోన్న ద్విచక్రవాహనం బస్సును ఢీకొట్టింది. దీంతో సడన్ బ్రేక్ ఎందుకు వేశావంటూ ఇద్దరు యువకులు డ్రైవర్ షఫియుద్దీన్‌పై దాడి చేశారు. బస్సు అద్దాలూ పగులగొట్టారు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ రాకపోకలు నిలిచిపోయాయి. షఫియుద్దీన్ ఫిర్యాదు మేరకు యువకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాచిగూడ-అబ్దుల్లాపూర్‌మెట్ బస్సు సర్వీసు ప్రారంభం

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ బస్టాండ్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్‌కు ప్రతీ అరగంటకు ఒక 205ఎఫ్ సర్వీసును నడుపుతున్నట్లు కాచిగూడ ఆర్టీసీ డీఎం టి.రఘు తెలిపారు. కాచిగూడ-అబ్దుల్లాపూర్‌మెట్ బస్సు సర్వీసును శుక్రవారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ కాచిగూడ బస్టాండ్ నుంచి బయల్దేరిన బస్సు చాదర్‌ఘాట్ చౌరస్తా, మలక్‌పేట, నల్గొండ ఎక్స్‌రోడ్, ముసారాంబాగ్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, రామోజీఫిలింసిటీ మీదుగా అబ్దుల్లాపూర్‌మెట్‌కు చేరుకుంటుందని తెలిపారు. మొదటిరోజు ప్రయాణికుల నుంచి మంచి డిమాండ్ వచ్చిందని పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్ల నుంచి శివార్లకు బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ నుంచి శివారు ప్రాంతాలకు బస్సులు పెంచేదిశగా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు తీసుకుంటున్నది. కొత్తగా 83జె/272జీ రూట్‌లో కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి గండిమైసమ్మ వరకు శనివారం నుంచి 5 బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నాలుగు ప్రత్యేక రైళ్లు.. మరిన్ని రోజులు

సికింద్రాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నాలుగు ప్రత్యేక రైళ్లను మరికొద్దిరోజుల పాటు పొడిగిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-రామనాథపురం స్పెషల్ (రైల్‌నంబర్: 07695)ను ఈనెల 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వరకు (ప్రతి బుధవారం) పొడిగిస్తున్నారు. రామనాథపురం-సికింద్రాబాద్ స్పెషల్ (రైల్‌నంబర్: 07696)ను ఈనెల 23వ తేదీ నుంచి సెప్టెంబర్ 27 వరకు (ప్రతి శుక్రవారం), నర్సాపూర్-ఎస్ఎంవీటీ బెంగళూరు (రైల్‌నంబర్: 07153)ను ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 27 వరకు (ప్రతి శుక్రవారం), అలాగే ఎస్ఎంవీటీ బెంగళూరు-నర్సాపూర్ (రైల్‌నంబర్: 07154)ను ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

గురుకుల పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి : పీడీఎస్‌యూ

రాంనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలుగు సంక్షేమ భవన్‌లో బీసీ గురుకులాల కార్యదర్శి బి.సైదులుకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు, ట్రంకుపెట్టెలు, కాస్మోటిక్ వస్తువులు, దుప్పట్లు, దోమతెరలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రణయ్, నవీన్, నాగరాజు, శ్యామ్, ఝాన్సీ, యశ్వంత్ పాల్గొన్నారు.

గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకానికి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామోద్యోగ్ వికాస్ యోజన (జీవీవై) పథకం కింద శిక్షణ, సాధనాల కోసం అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను జీవీవై స్కీమ్ కింద అగర్‌బత్తి తయారీ, పేపర్‌పేట్ల తయారీ, పేపర్ మార్పిడి, మనీ ఆయిల్ తయారీ, టర్వుడ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మొబైల్ రిపేరింగ్, కుట్టు యంత్రాలు, లెదర్/పాదరక్షలు, చేతివృత్తుల వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు తెలిపారు. ఆగస్టు 20-2024 వరకు http://www.kvic.gov.in//ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చేయూతనివ్వాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి

ముషీరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక అవసరాలు గల పిల్లలను చేరదీసి చేయూతనివ్వాలని జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షణ, అలింకో సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఉచిత పరికరాల పంపిణీకి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రోహిణి మాట్లాడుతూ 150 మందికి పరీక్షలు నిర్వహించామని, అవసరమైన వారికి వీల్ చైర్‌లు, వినికిడి యంత్రాలు, బ్రెయిలీ కిట్స్ తదితర పరికరాలను త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్షణ కో-ఆర్డినేటర్ ఖనీజ్ ఫాతిమా, ముషీరాబాద్ విద్యామండలి డిప్యూటీ ఐవోఎస్‌లు స్వరూపారాణి, జయలక్ష్మి, జిల్లా ప్రత్యేక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, నాయకులు ప్రవీణ్ కుమార్, పాషా, విజయలక్ష్మి, సత్యనారాయణ, సరస్వతి పాల్గొన్నారు.


ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పరిశీలిస్తున్న రోహిణి తదితరులు

ఎస్సీ వర్గీకరణను తక్షణమే చేపట్టాలి


నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు

కవాడిగూడ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణను ప్రభుత్వం తక్షణమే చేపట్టాలని గిరిజన ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వివేక్‌నాయక్, ప్రధాన కార్యదర్శి సోయం ప్రభాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసీ హక్కుల దినోత్సవం సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఉన్న కొమురంభీమ్ విగ్రహం వద్ద నివాళులర్పించి ప్లకార్డులు ప్రదర్శించారు. వివేక్‌వినాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్లపై ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎస్టీ రిజర్వేషన్లను కూడా వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు సోయం గోవర్ధన్, ఆత్రం సాయి, శ్రీరాములు జ్ఞానేశ్వర్, కిషన్, విఘ్నేష్, సాయిలు, గిరిజనులు పాల్గొన్నారు. ఆలిండియా బంజారా సేవా సంఘ్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసీ హక్కుల దినోత్సవం నిర్వహించారు. సంఘ్ అధ్యక్షుడు సబావత్ రాజునాయక్ మాట్లాడుతూ 45 లక్షల మంది జనాభా ఉన్న లంబాడీలు రాజకీయంగా వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘ్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరాటే గ్రేడింగ్ బెల్టుల ప్రదానం

బర్కత్‌పుర, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సాయిరాం కరాటే అకాడమీలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ఉత్తీర్ణులైన 15మంది విద్యార్థులకు జపాన్ కరాటే అసోసియేషన్ పీఆర్‌వో దామోదర్ నాయక్ కరాటే కలర్ బెల్టులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన శోధన్, రచనషా, శాస్త్రి విశ్వకళను అభినందించారు. నారాయణగూడలోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ సిద్ధార్థ షా, షోటోఖాన్ ఫౌండర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


కరాటే గ్రేడింగ్ బెల్టులు అందుకున్న విద్యార్థులు

నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రటరీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌ను తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలను సందర్శించి ఇక్కడ అందుతున్న సేవలను డైరెక్టర్ నగరి బీరప్పను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగంలో టెలి డయాలసిస్ విధానం ద్వారా దూర ప్రాంత గ్రామీణ కిడ్నీ రోగులకు డాక్టర్ల పర్యవేక్షణాలో అందుతున్న సేవల గురించి డాక్టర్ గంగాధర్ వివరించారు. తరువాత వెల్‌నెస్ సెంటర్‌లో సివిల్ సర్వంట్స్‌కు అందిస్తున్న సేవల గురించి బీరప్ప తెలిపారు. తర్వాత తదుపరి డీఎస్ఏ ల్యాబ్‌ను సందర్శించి అన్ని వర్గాల వారికీ అందుతున్న సేవలకు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుంచి ఆర్. వి. కర్ణన్, ప్రొఫెసర్ రామ్మూర్తి, ప్రొఫెసర్ స్వర్ణలత, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.


నిమ్స్‌లో సేవల గురించి తెలుసుకుంటున్న సుప్రియ సాహు

345 డెంగీ కేసులు నమోదు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌వ్యాప్తంగా 345 డెంగీ కేసులు, ఒక మలేరియా కేసు నమోదయ్యాయి. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య, జీహెచ్ఎంసీ సంయుక్త పరిశీలన చేపట్టారు. 108 వార్డుల్లో 465 ప్రాంతాలను అధికారులు హాట్ స్పాట్‌లుగా గుర్తించారు. ఆగస్టు 15 వరకు వైద్యఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 175 వైద్యశిబిరాలు నిర్వహించగా.. 191 హాట్ స్పాట్‌లలో యాంటీలార్వా ఆపరేషన్స్, పైరథ్రిన్ రసాయనాలు పిచికారి చేశారు. చెరువులు, మూసీ తీరంలోని 24 ప్రాంతాల్లో యాంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టారు. డెంగీ పాజిటివ్ కేసు నమోదైన ఇళ్ల చుట్టూ మొత్తం 6,151 ఇళ్లలో స్ప్రే చేశారు. 13,721 ఇళ్లలో 118 పాఠశాలలు, 12 కళాశాలలో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే చేశారు. 62 లొకేషన్లలో 365 ఆయిల్ బాల్స్ విడుదల చేయగా, 148 ఖాళీ స్థలాల్లో గంబుజియా చేపలు విడుదల చేశారు.